పెదతాడివాడ పంచాయతీలోపోషకాహార మాసోత్సవాల పై అవగాహన

విశాలాంధ్ర-డెంకాడ: పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా డెంకాడ సెక్టార్ పరిధిలో పెదతాడవాడ గ్రామ సచివాలయంలో శుక్రవారం సూపర్వైజర్ సుభాషిని ఆధ్వర్యంలో పోషకాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెదతాడివాడ లో నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ నెల రోజులు జరిగే పోషకాహార మాసోత్సవాలను ప్రతి అంగన్వాడీ కేంద్రంలోనూ ఘనంగా నిర్వహించాలని ఆమె సూచించారు. బలాన్ని ఇచ్చే పదార్థాలు తయారీ, తక్కువ ధరలకు లభించే పండ్లు పైఅవగాహన కల్పించాలని అన్నారు. వీటితోపాటు ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలు విధిగా చేయాలని తెలిపారు. బాలింతలు , గర్భిణీల్లో రక్తహీనత నివారణ, మాతా శిశు మరణాలు తగ్గించడం, పౌష్టికాహారం పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే రాగులు,సజ్జలు ,జొన్నలు, ఊబలు తదితర తృణ ధాన్యాలతో ఎలాంటి పదార్థాలు తయారు చేసుకోవచ్చు అవగాహన కల్పించాలని సూచించారు. జామ ,బొప్పాయి, అరటి పండ్లు తినేలా సూచనలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డెంకాడ పీహెచ్సీ వైద్యాధికారి అనూష పాల్గొని తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

4 గ్రామాల్లో 43 మె.ట. యూరియా పంపిణీ

విశాలాంధ్ర-జామి: మండలంలోని రామభద్రపురం, కలగాడ, విజినిగిరి, లొట్లపల్లి గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల ద్వారా శుక్రవారం రైతులకు యూరియాను వ్యవసాయశాఖ అధికారులు పంపిణీ చేసారు. ముందస్తుగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ వీరజనార్ధన్ బందోబస్తు ఏర్పాటు చేయగా వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు బి.భానులత, తహశీల్దార్ కృష్ణంరాజు, ఎంపిడివో వి.నరసింహంల సమక్షంలో ముందస్తుగా రైతులకు స్లిప్పులను పంపిణీ చేసారు. ప్రశాంత వాతావరణంలో అందరికీ యూరియా పంపిణీ చేసామని నాలుగు గ్రామాలలో 43 మె.టన్నుల యూరియా వచ్చిందని వ్యవసాయాధికారిణి ఎం.పూర్ణిమ తెలిపారు. అందరికీ యూరియా అందేలా చూస్తామని, మరింత యూరియా వస్తోందని తెలిపారు. యూరియాకు బదులుగా నానో యూరియాను, కాంప్లెక్స్ ఎరువులు వాడడం వలన మంచి దిగుబడులు వస్తాయని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎఐవో షేక్ అహ్మద్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ లో పౌష్టికాహారం ప్రదర్శన

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలంలో ఊటపల్లి, పెదమంత్రిపేట గ్రామంల్లో స్వస్థ్ నారీ సశక్తే పరివార్ కార్యక్రమంలో భాగంగా ఐ.సి.డి.యస్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఊటపల్లిలో ఈ సందర్భంగా సి.డి.పి.ఓ పి.నాగమణి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు.స్టాల్ లో ప్రదర్శించిన ఆహారపదార్థాలు తినడం వలన అనిమియా రాకుండా ఉంటుందన్నారు. శిశువులకు,చిన్న పిల్లలకు ఎటువంటి పౌష్టికాహారం పెట్టాలో తెలియజేసారు. కార్యక్రమం లో సూపర్వైజర్స్ టి.శ్రీదేవి,సి. హెచ్ కృష్ణవేణి గర్భిణీ స్త్రీలు, బాలింతలు తల్లులు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గోవులను రక్షించడంలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : గోవులను కలెక్టర్, ఎస్పి ఆఫీస్ ఎదురుగానె చంపి ఎగుమతి చేస్తున్న దీనిని అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ఆంధ్రప్రదేశ్ గో సంరక్షణ సమాఖ్య అధ్యక్షులు 'జీవ బంధు' లోగిశ రామక్రిష్ణ అన్నారు. శుక్రవారం కంటోన్మెంట్ లో గల ఆంధ్రప్రదేశ్ గో సంరక్షణ సమాఖ్య కార్యాలయంలో జరిగిన విజయనగరం డివిజన్ గో సంరక్షణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో గోవులను పశువులను కాపాడాలని పొందుపరిచినప్పటికీ విజయనగరం జిల్లా లో కలెక్టర్ ఆఫీస్ ఎదురుగానె మసీదు ఎదురుగా చుట్టు పక్కల ఆవులను చంపి వాటి మాంసం ని కంపెనీలకు పంపిస్తూ వీధుల్లో అమ్ముతున్న ప్రభుత్వ అధికారులు కసాయి వారి కొమ్ము కాస్తూ ప్రతిరోజు వందలాది ఆవులను చంపుతున్న పట్టించుకోవడం లేదు అన్నారు. పలుమార్లు ఫిర్యాదు చేసిన దున్నపోతు మీద వాన కురిసినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని కంటోన్మెంట్ లోని మసీదు వద్ద ఉన్న కబేళాలు , ఆవు మాంసం అమ్మే షాపులు మూసివేయాలన్నారు. సమావేశానికి ముందు అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కేదారి శెట్టి. సత్యనారాయణ, తాలాడ. పైడిరాజు, భీమపల్లి సంధ్యా రాణి, సిరిపురపు. వెంకట లక్ష్మి, పొట్నూరు. గౌరి, కోరాడ. ఆనంద్‌కుమార్, పావడ. సత్యవతి, దొగ్గ. శ్రీదేవి, పీరుబండి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మహిళల శ్రేయస్సుకై స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం

విశాలాంధ్ర-దత్తిరాజేరు: కోరపుకొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పాచలవలస గ్రామం లో డాక్టర్ కె రఘు ఆధ్వర్యంలో శుక్రవారం మహిళల శ్రేయస్సు కోసం స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం పట్ల దృష్టి సారించాలని, రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, వక్షోజాల క్యాన్సర్ మరియు గర్భాశయ క్యాన్సర్ వంటి వాటిపై అవగాహన కల్పించి 56 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వో బి. మురళి, హెచ్ ఎస్ ఆర్. శ్రీనివాసరావు, పర్యవేక్షకురాలు పి.లక్ష్మి, సిహెచ్ఓ జి.శిరీష, ఏఎన్ఎం డి.లలిత, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

మురుగునీరు నిల్వ లేకుండా చూడాలి

విశాలాంధ్ర-వేపాడ : గ్రామంలో కాలువల్లో ఇంటి పరిసరాల చుట్టూ మురుగునీరు నిల్వ లేకుండా చూడాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ సూర్యనారాయణ అన్నారు. మండలంలోని ఆతవ గ్రామపంచాయతీలో శుక్రవారం నిర్వహించిన డ్రైడే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.పంచాయతీ కార్యదర్శి సౌజన్య సారధ్యంలో నిర్వహించిన ఈ డ్రైడే కార్యక్రమంలో భాగంగా ఇల్లుల చుట్టూ పరిసర ప్రాంతాల్లో అలాగే టబ్బుల్లో నీరు నిల్వ ఉండడం వల్ల జరిగే అనర్ధాలను వివరించారు.అలాగే అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, సిబ్బందికి తగిన సలహాలు సూచనలు అందించారు.గ్రామానికి చెందిన కొట్యాడ చింతల్లి అనే లబ్దిదారునికి పీఎం విశ్వకర్మ పథకం గురుంచి అవగాహనా కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొంప వేమనరాము,పంచాయతీ కార్యదర్శి సౌజన్య, సచివాలయం సిబ్బంది, అంగన్వాడి కార్యకర్త, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర-గుర్ల : 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు 33/11 కెవి నాగళ్ళవలస సబ్ స్టేషన్ పరిధి లో 11 కేవీ నాగళ్ళవలస ఫీడర్‌పై ఉన్న అన్ని గ్రామాలకు జమ్ము, జమ్ము పేట, నాగలవలస, సదానంద పురం, గొలగాం, తాటిపూడి, గిరిడ, చిన్నగలవలస,, మిగిలిన అన్ని గ్రామాలకు గ్రామాలకు విద్యుత్ కు అంతరాయము కలుగును. విద్యుత్ లైనులో మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని విజయనగరం డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. త్రినాధరావు తెలిపారు.

విద్యుత్ అంతరాయం: ఈఈ సురేష్ కుమార్

విశాలాంధ్ర-రాజాం: రాజాం మండలం గోపాలపురం సబ్ స్టేషన్లో మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 9 గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కుమార్ తెలిపారు. దీంతో చీపురుపల్లి రోడ్డు, బొబ్బిలి రోడ్డు, వస్త్రపురి కాలనీ, కంచరాం, ఆగూరు, ఒమ్మి, దోసరి, గడ్డి ముడిద్దాం తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తే ఊరుకోం...

- పెండింగ్‌లో ఉన్న 6400 కోట్లు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగభూషణం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని విజయనగరం ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా విద్యార్థులతో ధర్నా నిర్వహించి ప్రభుత్వం వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.నాగ భూషణం, సహాయ కార్యదర్శి పి.గౌరీ శంకర్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం రాకముందు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు అనేక విద్యారంగ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి విద్యార్థులతో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల్ని పూర్తిగా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ కళాశాల అభివృద్ధి కొరకే కూటమి ప్రభుత్వం పని పనిచేస్తుందని ప్రాథమిక విద్య నుండి పీజీ విద్య వరకు ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల అభివృద్ధి కొరకై ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వంద రోజుల్లో జీవో 107, 108 చేసి రాష్ట్రంలో నూతనంగా వచ్చిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పూర్తిస్థాయిలో 100% సీట్లు కన్వీనర్ కోటాలో ప్రకటిస్తామని హామీ ఇచ్చి ఈరోజు పది మెడికల్ కళాశాలలను -పీపీపీ విధానంలో అమలపరుస్తున్నామని తెలియజేసిన ఈ ప్రభుత్వ వైఖరి సరైనది కాదని ముఖ్యంగా జిల్లాలో ఉన్న మంత్రి, ఎమ్మెల్యేలు జిల్లా విద్యా రంగ సమస్యలు గాలికి వదిలేయడం మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తున్న చూస్తూ ఉండడం సిగ్గుచేటని దానిపైన రాజకీయం చేసి ప్రజలకు అటు విద్యనే కాకుండా వైద్యాన్ని కూడా దూరం చేసే పద్ధతిలో నడుచుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ విశ్వవిద్యాలయాన్ని పరిరక్షిస్తామని హామీ ఇచ్చి ఈరోజు విద్యా వ్యవస్థని గాలికి వదిలేసారని అన్నారు. పెండింగ్లో ఉన్న ఫీజు ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయలు ఇంతవరకు ఒక్క రూపాయి కూడా విద్యార్థులకు విడుదల చేయకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని, ఒకపక్క రాష్ట్రంలో 10 లక్షల మంది పైగా డిగ్రీలు పీజీలు పూర్తిచేసుకుని ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వ నుండి చెల్లిం పు కాక పార్ట్ టైం పనులు చేసుకుంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేపు జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో ప్రజా ప్రతినిధులు విద్యార్థుల సమస్యలపై చర్చించి తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి ఎ. సుమన్, శంకర్, రాము, ప్రవీణ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

దస్తావేజు లేఖర్ల సమ్మె - ప్రభుత్వ ఆదాయానికి గండి

విశాలాంధ్ర-భోగాపురం: రాష్ట్ర రిజిస్ట్రేషన్ శాఖలో ఇటీవల ప్రవేశపెట్టిన సాఫ్ట్‌వేర్ 2.0 విధానంలో ఓటీపీ ప్రక్రియను తరచూ అమలు చేయడం వల్ల కక్షిదారులు, దస్తావేజు లేఖరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. మునుపటిలా ఒకసారి మాత్రమే ఓటీపీ నమోదు చేస్తే సరిపోతుండగా, ఇప్పుడు ప్రతి దశలోనూ కొత్తగా ఓటీపీ నమోదు చేయాల్సి వస్తోందని లేఖరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక, డేటా ఎంట్రీ పూర్తి చేసిన తరువాత సర్వర్ సమస్యలు రావడం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చెక్ స్లిప్ డేటా ఓపెన్ కాకపోవడం వంటి సాంకేతిక లోపాల వల్ల మళ్లీ స్లాట్ బుక్ చేసుకొని, ఫీజులు, యూజర్ ఛార్జీలు మరోసారి చెల్లించి, దస్తావేజును మొదటినుంచి అప్లోడ్ చేయాల్సి వస్తోందని వారు తెలిపారు. సాఫ్ట్‌వేర్ లోపాలు సరిచేసి, వ్యవస్థను సరళీకరించాలి తప్ప మాకు ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుసుముల విషయంలో ఎలాంటి అభ్యంతరం లేదు" అని లేఖరులు స్పష్టం చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా దస్తావేజు లేఖర్లు ఈనెల 19, 20 తేదీల్లో పెన్‌డౌన్ సమ్మె చేపట్టారు. భోగాపురంలో కూడా స్థానిక లేఖర్లు సమ్మెలో పాల్గొని, సాఫ్ట్‌వేర్ లోపాలను తక్షణమే సరిదిద్దాలని, కక్షిదారులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమ్మె కారణంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిలిచిపోవడంతో ప్రభుత్వ ఆదాయానికి గణనీయమైన దెబ్బ తగిలే అవకాశం ఉందని లేఖరులు అంటున్నారు.

కందివలసలో 'స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్'

విశాలాంధ్ర-పూసపాటిరేగ : ప్రధాన మంత్రి నరేంద్రమోడీ గారి జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రారంభించిన 'స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్' కార్యక్రమాన్ని పూసపాటిరేగ మండలం కందివలస సచివాలయంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.కనిమెట్ట, కందివలస పంచాయతీ ప్రజల ఆరోగ్య పరిస్థితిని అంచనా వేయడానికి గోవిందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డా. వెంకట సుధ, డా. ప్రతాప్ బృందం వైద్య పరీక్షలు నిర్వహించారు. మహిళలకు గర్భ సంబంధిత వ్యాధులు, బ్రెస్ట్ క్యాన్సర్, క్షయవ్యాధి వంటి అంశాలపై అవగాహన కల్పించారు. పరీక్షల అనంతరం మందులు కూడా పంపిణీ చేశారు. 'పోషన్ మహ' లో భాగంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి ఆధ్వర్యంలో పలు పోషకాహార వంటకాలు, పండ్లు, డ్రైఫ్రూట్స్ ప్రదర్శనతో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జనసేన మండల అధ్యక్షులు జలపారి అప్పడుదొర (శివ) మాట్లాడుతూ "ఇంట్లో ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుంది. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది" అని అన్నారు.కార్యక్రమంలో కందివలస సర్పంచ్ దేశెట్టి గణేష్, జనసేన నాయకులు జలపారి శ్రీనివాసరావు, ఉక్కుడు తవుడు, ఐసీడీఎస్ సిబ్బంది వై. రాధ, ఎస్. ఉమా, ఎస్. జ్యోతి, బి. రమణమ్మ తదితరులు, అంగన్వాడీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'చలో మెడికల్ కాలేజ్' విజయనగరంలో అడుగడుగునా పోలీస్ జులుం మధ్య

గర్జించిన యువజన, విద్యార్థి విభాగం

విశాలాంధ్ర-విజయనగరం కంటోన్మెంట్: వైకాపా వైయస్ జగన్మోహన్ రెడ్డి, శాసన మండల ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ నాయకత్వంలో, జిల్లా పార్టీ అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాస్ రావు ఆదేశాల ప్రకారం విజయనగరంలో వైఎస్సార్సీపీ శుక్రవారం "చలో గవర్నమెంట్ మెడికల్ కాలేజ్" కార్యక్రమం చేపట్టింది. ప్రభుత్వం వైద్య రంగాన్ని నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. గత ప్రభుత్వం నిర్మించిన పలు ప్రభుత్వ వైద్య కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేటీకరణ చేయడం సరికాదన్నారు. పేద మధ్యతరగతి రోగులకు వైద్యం దూరం చేయడమే కాకుండా వైద్య విద్యను పేద విద్యార్థులకు దూరం చేసేందుకు చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని అన్నారు. పార్టీ యువజన విభాగం అధ్యక్షులు అల్లు అవినాష్, విద్యార్థి విభాగం అధ్యక్షులు కరుమజ్జి సాయి కుమార్, రాజాం నియోజకవర్గ సమన్వయకర్త తళే రాజేష్, నియోజకవర్గ వారీగా యువజన, విద్యార్థి ఇన్‌చార్జ్‌లు, విజయనగరం టౌన్ యువజన నాయకుడు కౌశిక్, చీపురుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లాన వంశీ కృష్ణ తో పాటు జిల్లా పరిధిలోని యువజన విభాగాధ్యక్షులు, ఇతర అనుబంధ విభాగాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, వైఎస్సార్సీపీ కార్యకర్తలు ఘనంగా పాల్గొన్నారు. ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐలు ఆర్ వి ఆర్ కె చౌదరి, టి. శ్రీనివాసరావు, లక్ష్మణరావు భద్రత ఏర్పాట్లు చేపట్టారు. పోలీస్ జ్వరం నశించాలని వైకాపా మండిపడ్డాయి.

ఎస్.కోట ఆర్టీసీ డిపోను పరిశీలించిన జిల్లా రవాణా అధికారిని

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఆర్టీసీ డిపోల తనిఖీలలో భాగంగా ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణాధికారిని వరలక్ష్మి పట్టణములోని డిపోలో ని అన్ని సెక్షన్లు శుక్రవారం తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. పార్సిల్ మరియు కొరియర్ సెక్షన్ కూడా తనిఖీ చేసి, అందులో భాగంగా స్థానిక డిపో లో వున్న అల్ట్రా డీలక్స్, అల్ట్రా పల్లెవెలుగు బస్సు లలో వున్న డిక్కీ లను పార్సిల్ మరియు కొరియర్ రవాణా కొఱకు అద్దె ప్రాతిపదికన ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ బస్సులు అరకు ఎస్. కోట మరియు విశాఖపట్నం రూట్లో నడుస్తున్నవని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ వ్యాపారం అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో డిపో మేనేజర్ సుదర్శన్, సూపర్వైజర్ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విజయనగరంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం నిర్వహణ పనుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.త్రినాధరావు తెలి పారు. విద్యుత్ లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు పనుల నిమిత్తం ఈ అంతరాయం ఉంటుందని ఆయన చెప్పారు. ప్రజలు సహకరించాలని కోరారు. అంతరాయం ఉండనున్న ప్రాంతాలు, సమయాలు: పూల్‌బాగ్ సెక్షన్: ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు: అశోక్ నగర్ ఫీడర్ పరిధిలోని డబుల్ కాలనీ, కేంద్రీయ విద్యాలయం, ఏడు కోవెళ్ళు మరియు బాబా మెట్ట ప్రాంతాలు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు: ద్వారకా నగర్ ఫీడర్ పరిధిలోని ద్వారకా నగర్ 1వ లైన్ నుండి 8వ లైన్ వరకు, రాజా నగర్ లేఅౌట్ మరియు విజ్జి స్టేడియం ప్రాంతాలు. తోటపాలెం సబ్ స్టేషన్: ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు: బ్యాంక్ కాలనీ ఫీడర్ పరిధిలోని బ్యాంక్ కాలనీ, శ్రీరామ్ నగర్, గోపాల్ నగర్, ఇందిరా నగర్, నాగోజీపేట, రైల్వే స్టేషన్ రోడ్ లలో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు ఈ విషయాన్ని గమనించుకోవాలని తెలిపారు.

విద్యార్థుల సమస్యలపై ఏఐఎస్ఎఫ్ ఆందోళన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విజయనగరం ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా శుక్రవారం విద్యార్థుల తో కలిసి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. పెండింగ్‌లో ఉన్న రూ.6400 కోట్ల స్కాలర్షిప్ లు, ఫీజు రీయింబర్స్మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని ఈ సందర్భంగా విద్యార్థులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్. నాగభూషణం, సహాయ కార్యదర్శి పి. గౌరీశంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా రంగాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలకు మద్దతు ఇస్తోందని విమర్శించారు.నూతనంగా ఏర్పాటు చేసిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలో 100శాతం సీట్లు కన్వీనర్ కోటా కింద ఇస్తామని చెప్పి, ఇప్పుడు వాటిని పీపీపీ విధానంలో అమలు చేస్తోందని మండిపడ్డారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు ఈ విషయంపై నోరు మూసుకోవడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను పరిరక్షిస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు విద్యా వ్యవస్థను గాలికొదిలేసిందని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల కాకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, కొందరు జీవనోపాధి కోసం పార్ట్‌టైమ్ పనులు చేస్తోన్న పరిస్థితి వచ్చిందని తెలిపారు.రేపు జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రజాప్రతినిధులు విద్యార్థుల సమస్యలపై చర్చించకపోతే రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో ఉద్యమం చేపడతామని ఏఐఎస్ఎఫ్ నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి ఎ. సుమన్, నాయకులు శంకర్, రాము,

అర్థమూరు లో పామ్‌ఆయిల్ అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గరివిడి: గరివిడి మండలం అర్థమూరు గ్రామంలో పామ్ ఆయిల్ పంటపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఉద్యానశాఖ ఆధ్వర్యంలో రాధిక పామ్ ఆయిల్ కంపెనీ వారు కలిసి చేపట్టిన ఈ సమావేశానికి 15 మంది రైతులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఉద్యాన అధికారి చీపురుపల్లి యం. అనూష మాట్లాడుతూ, ఈ సంవత్సరం ఏప్రిల్ నుంచి ఆయిల్ పామ్ మొక్కలు రైతులకు పూర్తిగా ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఒక హెక్టార్‌కు గరిష్టంగా రూ.29 వేల వరకు సబ్సిడీ లభిస్తుందని, అలాగే పంట నిర్వహణ మరియు అంతర పంటల కోసం మొదటి నాలుగు సంవత్సరాలు ప్రతి సంవత్సరం రూ.10,500 సబ్సిడీ ఉంటుందని వివరించారు.ఆయిల్ పామ్ సాగు ద్వారా ఒక్కో ఎకరాకు ఖర్చులు మినహా నికర ఆదాయం రూ.1 లక్ష నుంచి రూ.1.30 లక్షల వరకు వచ్చే అవకాశముందని చెప్పారు. మొదటి నాలుగు సంవత్సరాలు మొక్కజొన్న, పత్తి, కూరగాయలు, అరటి, బొప్పాయి వంటి అంతర పంటలు వేసుకుంటే అదనంగా ఆదాయం పొందవచ్చని తెలియజేశారు.కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రస్తుతం ఆయిల్ పామ్ ధర టన్నుకు రూ.19,095గా ఉందని చెప్పారు. వరి, చెరుకు వంటి పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ తక్కువ శ్రమతో ఎక్కువ లాభాలు ఇస్తోందని రైతులు గుర్తిస్తున్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమార్, మాజీ సర్పంచ్ రమణమూర్తి, ఉద్యాన సహాయకుడు పార్థసారధి పాల్గొని రైతులను ఉత్సాహపరిచారు.

ఊబకాయం నివారణకు తల్లిదండ్రులు పిల్లలకు బయట జంక్ ఫుడ్ కు దూరంగా ఉంచాలి : సిడిపిఓ

విశాలాంధ్ర-బొబ్బిలి: నేటి సమాజం లో పలు కుటుంబాల్లో పిల్లల్లో వస్తున్న ఊబకాయాన్ని తగ్గించటము పోషణ మహ కార్యక్రమంలో భాగంగా పురుషుల భాగస్వామ్యంతో సమావేశాలు జరిపి వారి సమక్షంలో వంటలు పోటీలు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి జాగాన విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాలకు విశేష స్పందన లభిస్తుంది.కమ్యూనిటీ భాగస్వామ్యంతో ప్రతిజ్ఞ చేశారు .పిల్లలను బయటకు తీసుకు వెళుతున్న సమయంలో మారామ్ చేస్తున్నారని బయట జంక్ ఫుడ్స్ పెట్టడం వల్ల మరియు పిల్లలకు శారీరక శ్రమ లేకపోవడం వలన రోజురోజుకు పిల్లల్లో ఊబకాయం శాతం పెరుగుతూ పోలా అనారోగ్య బారిన పడుతున్నారని తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని ఈ పోషకాహార మాసోత్సవాల్లో అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. శుక్రవారం పట్టణం గొల్లపల్లి అర్బన్ హెల్త్ సెంటర్ లో సిడిపిఓ విజయలక్ష్మి సెక్టార్ సూపర్వైజర్స్ వై రాజు. రమాకుమారి. అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. రంగరాయపురం సచివాలయం లో జరిగిన సమావేశము నకు సెక్టార్ సూపర్వైజర్ కే పద్మ అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు. సీతయ్యపేట అంగనవాడి సెంటర్లో సెంటర్లో సెక్టార్ సూపర్వైజర్ ప్రభావతి. బంకుర వలస అంగన్వాడి సెంటర్ లో కే సుబ్బలక్ష్మి. అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.ఈరోజు జరిగిన

ఉద్యోగ భద్రత కల్పించాలని... సూపరింటెండెంట్ హరిబాబుకు ఏఐటియుసి వినతి

విశాలాంధ్ర-రాజాం : ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ & వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి) ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. హరిబాబుకు వినతిపత్రాన్ని అందజేశారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు సేవలందిస్తున్నా, వారికీ తగిన స్థాయి ఉద్యోగ భద్రత లేదని, వేతనాలు కూడా సమయానికి అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్య రంగం బలపడాలంటే కాంట్రాక్ట్ వర్కర్ల సమస్యలు పరిష్కరించడం అత్యవసరమని స్పష్టం చేశారు. వినతిపత్రంలో కాంట్రాక్ట్ ఎంప్లాయిస్‌కు కనీస వేతనాలు చెల్లించడంతో పాటు, శాశ్వత ఉద్యోగాల వైపు చర్యలు తీసుకోవాలని, పండుగ భత్యాలు, సెలవుల సౌకర్యాలు కల్పించాలని, సేవలు అందించే సమయంలో రక్షణ పరికరాలు (సేఫ్టీ కిట్స్) తప్పనిసరిగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్, జిల్లా కార్యదర్శి ఉల్లాకుల నీలకంటేశ్వర యాదవ్ మాట్లాడుతూ చాలా కాలంగా కాంట్రాక్ట్ వర్కర్లు అన్యాయానికి గురవుతున్నారని, ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ప్రారంభించక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొని నినాదాలు చేస్తూ తమ డిమాండ్లను వినిపించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. హరిబాబు వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ..

విజయనగర ఉత్సవాలకు సన్నద్ధం కావాలి

కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి

=విశాలాంధ్ర-విజయనగరం: శ్రీపైడితల్లి అమ్మవారి పండగ సందర్భంగా విజయ నగరం ఉత్సవాలను ఘనంగా నిర్వహించ దానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి తెలిపారు. ఉత్సవ ఏర్పాట్లపై ఆయన ఛాంబర్ లో ఉత్సవ్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది ఏఏ కార్యక్రమాలు నిర్వహించారు, అందుకు ఎంత మొత్తం నిధులు ఖర్చయ్యాయి అనే అంశాల పై ఆరా తీసారు. నిధుల లభ్యతను బట్టి ఈ ఏడాది కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడలు, సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్సు ఫేర్, కవి సమ్మేళనం, జానపద కళా ప్రదర్శనలు, నాటికలు, నాటకాలు, పుష్ప ప్రదర్శన, తదితర కార్యక్రమాలను యదావిధిగా నిర్వహించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. అయితే నిధుల లభ్యత మేరకు జిల్లా మంత్రివర్యులతో చర్చించిన మీదట తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఉత్సవ్ జీవిత కాల సభ్యులకు కూడా ఆహ్వానించి కార్యక్రమాల్లో భాగస్వామ్యులయ్యేలా చూడాలని తెలిపారు. ఈ సమావేశం లో జే.సి సేతు మాధవన్, డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ సత్యనారాయణ, డి.ఆర్.డి.ఏ పి.డి శ్రీనివాస రావు, మున్సిపల్ కమీషనర్ నల్లనయ్య, వ్యవసాయ శాఖ ఇంచార్జ్ అధికారి భారతి తదితరులు పాల్గొన్నారు.

కెసిసి క్రషర్ వద్ద మహిళల ఆందోళన

విశాలాంధ్ర-జామి : మండల కేంద్రమైన జామి లోని కేసీసీ క్రషర్ వద్ద స్థానిక మాధవరాయ మెట్ట కాలనీకి చెందిన స్థానికులు శుక్రవారం ఆందోళన నిర్వహించారు. క్రషర్ లో నిబంధనకు విరుద్ధంగా అధికంగా క్రసింగ్ చేస్తున్నారని, బ్లాస్టింగ్ పరిమితులు దాటి రిగ్ బ్లాస్టింగ్ చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే తాము అధికారులకు నివేదించిన కనీసం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. క్రషర్ను ఆనుకొని ఉన్న కాలనీలో భయం గుప్పెట్లో పెట్టుకొని బతుకుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలు మేరకు క్రషింగ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రిగ్ బ్లాస్టింగ్ చేయకుండా చూడాలని అధికారులను కోరారు. స్థానికుల ఆందోళన విషయం తెలుసుకున్న జామి పోలీసులు వెంటనే అక్కడికి వచ్చి ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

విశాలాంధ్ర
పేజి : 2
విజయనగరం
శనివారం 20, సెప్టెంబర్, 2025

జిల్లా స్థాయిలో పరిష్కారం అయ్యే వినతులను వెంటనే పరిష్కరించాలి

ఉద్యోగుల నుండి వినతులను స్వీకరించిన కలెక్టర్

విశాలాంధ్ర – విజయనగరం టౌన్ : ఉద్యోగుల నుండి అందిన వినతులను జిల్లా స్థాయి లో పరిష్కారం అయ్యే వాటికి సరైన ఎండార్స్మెంట్ ఇచ్చి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి తెలిపారు. జిల్లా స్థాయిలో పరిష్కారం కాని వాటిని రాష్ట్ర స్థాయికి పంపా లని, అదే విధంగా పాలసీకి సంబంధించిన వాటిని కూడా ప్రభు త్వానికి పంపాలని అధికారులకు సూచించారు. ప్రతి 3వ శుక్రవారం ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్న గ్రీవేన్సు లో అందిన దరఖాస్తుల పరిష్కారం పై అదే వారం లో సమీక్ష చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేసారు. శుక్రవారం నిర్వహించిన ఉద్యోగుల గ్రీవన్సుకు ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నుండి 40 వినతులు అందాయి. ఈ వినతులను సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్, డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి స్వీకరించగా, జిల్లా అధికారులు పాల్గొన్నారు. కొన్ని వినతులు రామవరం, నరవ పంచాయతి కార్య దర్శులకు, వి.ఆర్.ఓ లకు హెచ్.ఆర్.ఏ 10 శాతం ఇస్తున్నారని, మిగిలిన వారికీ ఇచ్చినట్లు గానే 16 శాతం ఇవ్వాలని పంచాయతి కార్యదర్శుల సంఘం అధ్యక్షులు వై.రమణ, ఎన్ .జి.ఓ సంఘం వైస్ ప్రెసిడెంట్ జిల్లా కలెక్టర్ కు వినతి ని సమర్పించారు. డ్వామ లో పనిచేస్తున్న ఎఫ్.టి.ఈ ఉద్యోగులు గ్రేడ్ ఫిక్షేషన్, వి.ఆర్.సి, నగదు రహిత హెల్త్ కార్డులను జారీ చేయాలని కోరుతూ వినతులను సమర్పించారు. చీపురుపల్లి ఆర్.ఈ.సి.ఎస్ పరిధి లో పని చేస్తున్న గ్రామ వార్డు గ్రేడ్ 2 ఉద్యోగులు తమకు 4 ఏళ్ళు అవుతున్నప్పటికీ తమకూ రెగ్యులరైజేషన్ చేయలేదని, వారికీ ఇప్పటికీ నెలకు 15 వేల జీతం మాత్రమే ఇస్తున్నారని, సర్వీస్ రెగ్యుల రైజేషన్ చేయాలనీ కోరుతూ వినతిని సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ కాంట్రాక్టు ఉద్యోగులు వారికీ బేసిక్ పే మాత్రమే ఇస్తున్నారని, డి.ఏ., హెచ్.ఆర్.ఏ ఇవ్వడం లేదని, చట్టం ప్రకారంగా వారిని రెగ్యులర్ చేయాలనీ, సర్వీస్ బ్రేక్ లేకుండా చూడాలని కోరుతూ వినతులను సమర్పించారు. గ్రామ రెవిన్యూ సహాయకులుగా పనిచేస్తున్న ఉద్యోగుల వి.ఆర్.ఓ లుగా అట్టెండర్లుగా, నైట్ వాచ్ మన్‌గా పదోన్నతులు కల్పించాలని , ఉమ్మడి జిల్లా సీనియారిటీ లిస్టు లను పబ్లిష్ చేయాలనీ కోరుతూ గ్రామా రెవిన్యూ సహాయకుల సంఘం తరపున వినతులను సమర్పించారు.

ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తి

విశాలాంధ్ర – మెరకముడిదాం : మండలంలో గర్భం సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఏ ఈ దివాకర్ ఆదేశాలు మేరకు విద్యుత్ సిబ్బంది జేఈ ఆదినారాయణ మాట్లాడుతూ సౌర విద్యుత్ ఉత్పత్తి ద్వారా ఉపయోగాలను ప్రజలకు తెలియవరచడం జరిగింది. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా సౌర పలకలు అమరిక ఖర్చుపై ప్రభుత్వం రాయితీ, తక్కువ వడ్డీ కి బ్యాంకు రుణం విద్యుత్ బిల్లులు ఖర్చు లేక పోవడం మిగులు విద్యుత్

అమ్మడం ద్వారా సొమ్ము రాబడి, ఈ పథకానికి తక్కువ వడ్డీకే బ్యాంకు రుణాల మంజూరు. పర్యావరణ పరిరక్షణ, కావున ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు ఇళ్లపై సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం ఇచ్చే రాయితీని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో యుడిసియం.రామ నాయుడు లైన్మెన్ వెంకట్ నాయుడు ఏ. సూర్య నారాయణ ఎస్.చిన్నం నాయుడు జెల్ ఎం/సెక్షన్ అసిస్టెంట్ వి.దాలినాయుడు విద్యుత్ సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

యూరియా ప్రతి ఒక్కరికీ అందించాలి

విశాలాంధ్ర – తెర్లాం : మండలంలో తహసీల్దారు హేమంత్ కుమార్ పర్యవేక్షణ ఆధ్వర్యంలో తెర్లాం గ్రామం నందు జైశ్రీరామ్ ఎరువుల షాపు వద్దన రైతులకు యూరియా సక్రమ పద్ధతిలో ప్రతి ఒక్క రైతుకు అందించాలని ఆదేశించడం జరిగింది. అని తహసీల్దార్ హేమంత్ కుమార్ ఒక ప్రకటనలో విలేకర్ల తో తెలిపారు.

శక్తివంతమైన కుటుంబానికి బలమైన పునాదిగా మహిళ

విశాలాంధ్ర – గుర్ల : మండలంలో గుజ్జంగివలస గ్రామంలో రాష్ట్రీయ పోషణ మహా కార్య క్రమంలో భాగంగా ఆరోగ్యవంతమైన మహిళ, శక్తి వంతమైన కుటుంబానికి బలమైన పునాదిగా ఉం టుందని, పోషణ మాసోత్సవంలో పిల్లలకు సంబంధించిన వివిధ అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది. స్థూలకాయం నివారణ, బాల్య దశ సంరక్షణ, విద్య, శిశు మరియు చిన్నపిల్లల ఆహారపు అలవాట్లు, పిల్లల సంరక్షణలో పురుషుల భాగస్వామ్యం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలు ఈనెల 17 నుండి వచ్చేనెల 16 వరకు ఒక నెల రోజులు పాటు అవగాహన కార్యక్రమాలు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగు తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఊబకాయం అనేది సాధారణ ప్రమాదకరంగా మారిందన్నారు. దీనిలో బాల్య ఊబకాయం అనేది తీవ్ర సమస్య అని, కేవలం కొద్ది సంవత్సరాల్లోనే ఊబకాయమున్న పాఠశాల వయస్సు పిల్లల సంఖ్య పదిరెట్లు పెరిగిందన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లల ఆహారపు అలవాట్లతో పాటు, రోజువారి దినచర్య, శారీరక శ్రమ, నిద్ర వంటి విషయాల్లో శ్రద్ధ వహించాలని సూచించారు. పిల్లలలో మంచి ఆహారపు అలవాట్లను ప్రోత్సహించాలని, పిల్లలను జంక్ ఫుడ్స్ కు దూరంగా ఉంచాలని, ఆరోగ్యకరమైన అల్పాహారం అలవాటు చేయాలని, పిల్లలను అతిగా తిననివ్వ వద్దని, తినేటప్పుడు సెల్ ఫోన్లు, టీవీలకు దూరంగా ఉంచాలని, శారీరక శ్రమ అలవాటు చేయాలని తెలిపారు. పోషణ మాసోత్సవాల ద్వారా తల్లిదండ్రులు పూర్తి అవగాహన పొంది తమ పిల్లలకు సరైన మార్గంలో శక్తివంతమైన పోషణను అందించాలనీ ఐసిడిఎస్ సిడిపిఓ ఎన్. ఆరుద్ర ఆధ్వర్యంలో అందరికీ అవగాహన కలిగించడమైనది. ప్రత్యేకంగా ఈరోజు పురుషుల భాగస్వామ్యంతో పోషకాహార పోటీలు నిర్వహించడం జరిగింది. హెల్త్ స్టాఫ్, సూపర్వైజర్స్ ఎం సుబ్బలక్ష్మి, కార్యకర్త, ఆయా తదితరులు పాల్గొన్నారు.

రైతులకు 386 బస్తాల యూరియా పంపిణీ

విశాలాంధ్ర – వేపాడ : మండలంలోని ఆతవ వల్లంపూడి సచివాలయ పరిధిలోని రైతులకు రైతు సేవా కేంద్రాల ద్వారా 386 బస్తాలు యూరియా శుక్రవారం రైతులకు పంపిణీ చేశారు. అతవ గ్రామ సచివాలయం పరిధిలో 120 బస్తాలు యూరియా అలాగే వల్లంపూడి రైతు సేవా కేంద్రం ద్వారా 266 బస్తాల యూరియా రైతులకు పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి ఎం.స్వాతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సిహెచ్ సూర్యనారాయణ గ్రామ సర్పంచ్ గొంప వేమన రాము,పోలీస్ సిబ్బంది కనకరాజు, పంచాయతీ కార్యదర్శి సౌజన్య అగ్రికల్చర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర – డెంకాడ : మండల కేంద్రంలోని చింతలవలస గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు పుట్టినరోజు సందర్భంగా పుట్టినరోజు వేడుకలను వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మి నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా చింతలవలస లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అయినాడ జంక్షన్లో కార్యకర్తలు అభిమానుల సమక్షంలో భారీ కేక్ కటింగ్ నిర్వహించారు అనంతరం అక్కడే శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో పేద ప్రజలకు భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి జడ్పిటిసి బడ్డుకొండ లక్ష్మి వైసీపీ సీనియర్ నాయకులు రొంగలి కనక సింహాచలం మోపాడ సర్పంచ్ ప్రతినిధి బడ్డు కొండ రమేష్ జొన్నాడ సర్పంచ్ ప్రతినిధి కోరాడ కోటి నాయుడుడీ కొల్లం సర్పంచ్ కృష్ణ చొల్లంగపేట సర్పంచ్ కోరాడ కనకరాజు డెంకాడ సర్పంచ్ పతివాడ గౌరీ డెంకాడఉపసర్పంచ్ పాండ్రంకి ఆదినారాయణ బొడ్డవల సర్పంచ్ శ్రీను గుండాలపేట వైసిపి నాయకులు బుగత రమణ మోదవలస వైసిపి నాయకులు కిట్టు వైసీపీ మహిళా నాయకురాలు కృష్ణవేణి కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరైనారు.

ఘనంగా అన్న క్యాంటీన్ వార్షికోత్సవం వేడుకలు

విశాలాంధ్ర – బొబ్బిలి : పట్టణంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ శుక్రవారం తో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కే.కే రంగారావు (బేబీ నాయన) ఆదేశాల మేరకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిడిపి నాయకులు కార్యకర్తలు తో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి, ఎమ్మెల్యే బేబీ నాయన ల కార్యకర్తలతో చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు..ఈ సందర్భంగా పట్టణ టిడిపి అధ్యక్షులు గెంబలి. శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో వైయస్సార్ పార్టీ ప్రభుత్వ హయాంలో బేబి నాయన గారికి అధికారం లేకపోయినా సుమారు 817 రోజులు పాటు తన సొంత నిధులతో బొబ్బిలి లో అన్న క్యాంటీన్ ప్రారంభించి ప్రజలకు నాణ్యమైన భోజనం అందేలా కృషి చేశారని అన్నారు. అన్న క్యాంటీన్ లో నిస్వార్థంగా సేవలు అందించిన 17 మంది కార్యకర్తలకు పట్టణ టిడిపి అధ్యక్షులు గెంబలి. శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ రాంబర్కి.శరత్ బాబు లు ఘనంగా సన్మానించారు. అనంతరం అన్న క్యాంటీన్లో మున్సిపల్ చైర్మన్ శరత్ బాబు, మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి లు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రౌతు.రామ్మూర్తి నాయుడు, కౌన్సిల్ సభ్యులు వెలగాడ హైమావతి, మాజీ కౌన్సిల్ సభ్యులు కెల్ల చిన్నారావ్, మత్స్యకార సహకార సంఘం అధ్యక్షులు కంచి వెంకటరావు, రాజుల అభిమాని బోను గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుడిని ఆదుకున్న హెల్పింగ్ హేండ్స్ సేవా సంస్థ

విశాలాంధ్ర – గుర్ల : మండలంలో పోలయవలస గ్రామ నివాసి గ్రామ పారిశుధ్య కార్మికుడుగా సేవలు అందిస్తున్న శంకబత్తుల అచ్చిబాబు అనారోగ్యానికి గురయ్యాడని తెలుసుకొని చీపురుపల్లి గవర్నమెంట్ హాస్పిటలలో చికిత్స పొందుతున్న అచ్చిబాబు ని పోలయవలస గ్రామ హెల్పింగ్ హేండ్స్ సేవా సంస్థ సభ్యులు కలిసి కొంత నగదను అయన హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం అందజేయడం జరిగింది.. ఈకార్యక్రమంలో హెల్పింగ్ హేండ్స్ సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

జగన్మోహన్ రెడ్డి నిర్ణయాన్ని రాష్ట్ర ప్రజలు తప్పు పడుతున్నారు : భీశెట్టి

విశాలాంధ్ర – విజయనగరం రూరల్ : ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీ కి వస్తానని మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యానించడాన్ని రాష్ట్ర ప్రజలు, ప్రజాస్వామ్య వ్యవస్థ పట్ల అవగాహన ఉన్నవారు తప్పు పడుతున్నారని,లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. శుక్రవారం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎంపీగా శాసన సభ్యుడిగా, మాజీ ముఖ్యమంత్రిగా పార్లమెంటరీ ప్రొసీజర్ పట్ల అనుభవం ఉన్న జగన్మోహన్ రెడ్డి తన స్వార్థ రాజకీయాలకు మిగతా పది మంది ఎమ్మెల్యేలను నియోజకవర్గ ప్రజల ముందు,రాష్ట్ర ప్రజల ముందు దోషులను చెయ్యడం సరికాదని అన్నారు, జగన్మోహన్ రెడ్డితో పాటుగా ఎన్నికయిన 11 మందిలో నలుగురు కొత్తవారని అందులో ఇద్దరు అరుకు, పాడేరు లాంటి గిరిజన ప్రాంతాల నుండి తొలిసారిగా ప్రజా ప్రతినిధులుగా గెలిచి అసెంబ్లీ లోకి అడుగులు పెట్టకుండా ఉంటే జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఏమి సమాధానం చెబుతారని,అసెంబ్లీ కి వెళ్లకుండా మండలికి తన పార్టీ నేతలు ఎందుకు వెళ్తున్నారో జగన్మోహన్ రెడ్డి ప్రజలకు చెప్పగలరా అని భీశెట్టి ప్రశ్నించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరుగుతున్న పరిపాలన లో లోపాలు ఉన్నాయని జగన్మోహన్ రెడ్డి భావిస్తే వాటిపై ప్రజల తరపున మాట్లాడటానికి ఉన్న వేదిక రాష్ట్ర అసెంబ్లీ మాత్రమే అని మరచిపోకూడదని ప్రతిపక్ష నేత హోదా, మాట్లాడటానికి సమయం ఇవ్వాలని లేని పోనీ సాకులు చెప్పకూడదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా అభివృద్ధి కోసం జగన్మోహన్ రెడ్డి తన ఎమ్మెల్యేలతో అసెంబ్లీ సమావేశాలకు హాజరవ్వాలని, లేకుంటే రాజీనామా చేసి కొత్తవారికి అవకాశం ఇస్తే బాగుంటుందని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు అల్లంశెట్టి నాగభూషణం, కార్పొరేషన్ అధ్యక్షుడు తాత్రాజు రాజారావు, ప్రధాన కార్యదర్శి పి.ఎల్.ఎన్. రాజు, ఉపాధ్యక్షుడు బోర రమేష్ పాల్గొన్నారు.

ఎస్ఎస్ఎ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

విశాలాంధ్ర – మెరకముడిదాం : ఎస్ఎస్ఎలో పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సొర్సింగ్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని మండలానికి చెందిన ఎస్ఎస్ఎ ఉద్యోగులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద ఎస్ ఎస్ ఎ ఉద్యోగులు తమ డిమాండ్లతో కూడిన గోడ పత్రికను విడుదల చేశారు. ఎస్ఎస్ఎ ఉద్యోగులకు ప్రభుత్వం రెగ్యులర్ ఉద్యోగులు మాదిరిగా ప్రతినెలా 1 వ తేదీన వేతనాలను అందజేయాలనీ, అలాగే పెండింగ్‌లో వున్న ఆగస్టు నెల శాలరీ వెంటనే విడుదల చేయాలనీ కోరారు. ఎంటీఎస్‌తో పాటు హెచ్ ఆర్ పాలసీని అమలు చేయాలనీ వాళ్ళు కోరారు. కార్యక్రమంలో పిటీఐ నవీన్ కుమార్, సీఆర్‌పిలు రాజినాయుడు, భారతి, కళ్యాణి, స్వప్న, చిన్న అప్పారావు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ సత్యవతి, ఎల్‌డిఎ పైడిరాజు, పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

విశాలాంధ్ర – తెర్లాం : మండలంలో ఆమిటి – తెర్లాం రోడ్డు నాబార్డ్ నిధులతో 1.46 ఎల్ శాంక్షన్ను బొబ్బిలి శాసనసభ్యులు బేబీ నాయన చేయడం జరిగినది. టెండర్ పూర్తయినది, శుక్రవారం డిఈ, కాంట్రాక్టర్, జేఈ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ ప్రతినిధి మరియు ఎంపీటీసీ ప్రతినిధి వైస్ ప్రెసిడెంట్ హాజరయ్యారు, దసరా తర్వాత వర్క్ స్టార్ట్ చెయ్యడం జరుగుతుంది అని డి ఈ విలేకర్ల తో పేర్కొన్నారు.

ఏఐసీటీఈ ఎడ్యుకేషన్ స్కిల్స్ విర్చువల్ ఇంటర్న్ షిప్‌లో లెండి ఇంజినీరింగ్ కళాశాలకు రెండో ర్యాంక్

విశాలాంధ్ర – డెంకాడ : ఏఐసీటీఈ ఎడ్యుకేషన్ స్కిల్స్ విర్చువల్ ఇంటర్న్ షిప్ లో లెండి ఇంజనీరింగ్ కళాశాల ఆల్ ఇండియా రెండో ర్యాంక్ సాధించింది. ఆ ర్యాంక్ తో పాటు పలు ప్రతిష్టాత్మక అవార్డులు గెలుచుకుంది. ఏఐసీటీఈ తాజాగా దేశవ్యాప్తంగా నిర్వహించిన ఎడ్యుకేషన్ స్కిల్స్ విర్చువల్ ఇంటర్న్ షిప్ లో ఈ ఘనత దక్కించుకుంది. ఈ నేపథ్యంలో విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణ, పరిశ్రమ అనుసంధానం కల్పించడంలో లెండి మరోసారి అగ్రగామిగా నిలవడంలో తనదైన పాత్ర పోషించింది. ఈ నెల 18న సిమ్లాలో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును లెండి ఇనిస్టిట్యూట్ ఉపాధ్యక్షులు పి. శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి. రామారెడ్డి, ప్లేస్‌మెంట్ డీన్ జి. ప్రకాశ్ బాబు, భారత ప్రభుత్వ విదేశాంగ మంత్రిత్వశాఖకు చెందిన సార్క్ దక్షిణాసియా విశ్వవిద్యాలయం అధ్యక్షులు ప్రొఫెసర్ కె.కె. అగర్వాల్ చేతుల మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామారెడ్డి మాట్లాడుతూ "జాతీయ స్థాయిలో ఇంత గొప్ప గుర్తింపు రావడం గర్వకారణమన్నారు. ఇది కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థుల అంకితభావానికి నిదర్శనమని చెప్పారు. భవిష్యత్తులో పరిశ్రమ-సంబంధిత నైపుణ్యాలను అందించే దిశగా మరింత కృషి చేస్తామన్నారు. ఇదిలా ఉంటే ఈ విజయంతో పాటు లెండి అధ్యాపకులు అనేక అవార్డులను ఒకేసారి గెలుచుకున్నారు. వీటిలో సౌత్ సెంట్రల్ జోన్ బెస్ట్ కాలేజ్ అవార్డు, ప్రిన్సిపల్ ఎక్సలెన్స్ అవార్డు (డా. వి.వి. రామా రెడ్డి), టి పి ఓ అమ్ముఎక్సలెన్స్ అవార్డు (జి. ప్రకాశ్ బాబు), బెస్ట్ అండ్ 5 ఇయర్స్ కాంట్రిబ్యూషన్ అవార్డు (డి. మధు బాబు), బెస్ట్ డిపార్ట్‌మెంట్స్ ఫర్ స్కిల్లింగ్ (ఈఈఈ %ఁ% మెకానికల్), అలాగే డా. వి. అంజి రెడ్డి (జెడ్ స్కాలర్), జి. ప్రకాశ్ బాబు (సిలోనస్), డా. బి.వి.ఎస్. ఆచార్యులు, పి.జె. వర్మ, బి. రామమోహన్, వి.యస్. సుధీర్ పట్నాయక్, ఆర్. రామకృష్ణ డొమైన్ అవార్డులు అందుకున్నారు.

చిన్న తరహా పరిశ్రమలకు తోడ్పాటు : సీఈఓ కాళ్ల

విశాలాంధ్ర – లక్కవరపుకోట : చిన్న తరహా పరిశ్రమలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తోడ్పాటు చేస్తున్నాయని ఏ జెడ్ కంపెనీ సీఈఓ కాళ్ల జగవతి అన్నారు. శుక్రవారం గోల్డ్ స్టార్ కూడలి పాల్ మెమోరియల్ చర్చి నందు చిన్న తరహా పరిశ్రమలు చేపడుతున్న కేంద్ర, ప్రభుత్వాలు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వృత్తి నైపుణ్యం కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ జిల్లా పరి శ్రమలు జనరల్ మేనేజర్ ఆదేశానుసారం ప్రాజెక్టు కోఆర్డినేటర్ మోహన్, ర్యాంప్ కార్యక్రమంలో భాగంగా జెడ్ (జీరో ఎఫెక్ట్ జీరో డిఫెక్ట్) సర్టిఫికెట్ కోసం అవగాహన సదస్సు కల్పించడం జరిగిందని తెలిపారు. జెడ్ సర్టిఫికేట్ ను కేంద్ర ప్రభుత్వం చిన్న తరహా పరిశ్రమలకు ఉచితముగా అందజేయడం జరుగుతుందని. కొత్తగా వ్యాపారం ప్రారంభించాలనుకునే యువ పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వము నుంచి వచ్చే రాయితీ రుణాలు ప్రయోజనాల కోసం గురించి కూడా వివరించడం జరిగినదని తెలిపారు. జెడ్ఈడి సర్టిఫికెట్ ద్వారా నిర్వహించే వ్యాపారాలకు గుర్తింపు ఇవ్వబడుతుందని అన్నారు. చిన్న తరహా పరిశ్రమల నిర్వహణకు కేంద్ర, ప్రభుత్వము ద్వారా సహాయం అందిస్తామని తెలిపారు. మూడు లక్షల రూపాయల వరకు రుణ సదుపాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్ మెమోరియల్ ఫౌండేషన్ అధ్యక్షులు డి దానియేలు, కొత్తవలస ఏఎంసి డైరెక్టర్ ఎం త్రినాథరావు, చిన్న తరహా పరిశ్రమల ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలి

విశాలాంధ్ర – వేపాడ : పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎంఈఓ పి.బాల భాస్కరరావు అన్నారు. మండలంలోని ముకుంద పురం, ఓబులయ్య పాలెం, చినగుడిపాల మండల పరిషత్ ప్రాథమిక పాఠ శాలలను శుక్రవారం మండల విద్యాశాఖ అధికారులు పి.బాల భాస్కర రావుతో పాటు క్లస్టర్ ప్రధానో పాధ్యాయులు ఏ.శ్రీనివాస రావులు, సునందరావు, సందర్శించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలో గల ప్రార్థన, తరగతి గదులు, కిచెన్ గార్డెన్ తదితర విభాగాలను పరిశీలించారు. విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీషు చదివించడం, రాయించడం, చతుర్విధ ప్రక్రియలపై అనుభవ పూర్వకంగా బోధనలు నిర్వహించి వర్క్ బుక్స్‌ను తనిఖీ చేశారు. విద్యార్థుల ప్రగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలో అందిస్తున్న రాగి జావ నాణ్యతను పరిశీలిస్తూ విద్యార్థులకు ఆరోగ్య కరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. కిచెన్ గార్డెన్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పాఠశాల సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్వచ్ఛపక్వాడ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో హ్యాండ్ వాష్ నిర్వహణ, పాఠశాల పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీ.ఆర్.ఎం.టి కె.రాంప్రసాద్ పాల్గొన్నారు.

గురజాడ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలి

విశాలాంధ్ర – విజయనగరం టౌన్ : మహాకవి గురజాడ రచనలు ఇప్పటికే పాఠ్యపుస్తకాలలో ఉన్నాయి కానీ ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేరిస్తే యువతకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్ష కార్యదర్శులు సముద్రాల గురు ప్రసాద్, డాక్టర్ జక్కు రామకృష్ణ పేర్కొన్నారు. గురజాడ స్వగృహం లో సమితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా మహారాజా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మండపాక నాగలక్ష్మి చేతుల మీదుగా గురజాడ అప్పారావు విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు .ఈ సందర్భంగా నాగలక్ష్మి మాట్లాడుతూ దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుషులోయ్ అనేది శాశ్వత సత్యమని, దేశమును ప్రేమించుమన్నా అంటూ దేశభక్తిని ప్రబోధించిన గురజాడను మించిన దేశభక్తుడు లేడని అభివర్ణించారు. ఇటీవల వివిధ రంగాలలో పలు పురస్కారాలు సాధించిన దాసరి తిరుపతి నాయుడు, గెద్ద వరప్రసాద్‌లకు, రవీంద్ర భారతిలో కన్యాశుల్కం నాటకం ప్రదర్శించిన ఎం సుభద్ర దేవికి నాగలక్ష్మి పతకాలను ప్రదానం చేశారు. జాతీయస్థాయి సదస్సుకి ఎంపికైనందుకు డాక్టర్ వి స్వప్నహైందవి, మహారాజా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన డాక్టర్ మండపాక నాగలక్ష్మిలను సమితి అధ్యక్షుడు సముద్రాల గురు ప్రసాద్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా సమితి ఉపాధ్యక్షుడు కాగుపాటి నారాయణ మూర్తి, నంది పురస్కార గ్రహీత దాసరి తిరుపతి నాయుడు, బాడంగికి చెందిన కే బాబురావు, మృదు మధురమైన పద్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది దాసరి పద్మ, గురజాడ కుటుంబీకులు ఇందిర, వెంకటేశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కొట్టిశ శివ్వాంలో ముమ్మరంగా క్లోరినేషన్ పనులు

విశాలాంధ్ర–వంగర : మండలంలో కొట్టిశ, శివ్వాం గ్రామాల్లో కాల్వల్లో పూడిక తొలగింపు (తీత) పనులుముమ్మరంగా జరుగుతున్నాయి. కొట్టిశలో సర్పంచ్ ఉత్తరావిల్లి లక్ష్మీ,సర్పంచ్ ప్రతినిధి ఎంపీపీ సురేష్ ముఖర్జీ, శివ్వాంలో సర్పంచ్ ప్రతినిధి బొక్కెల వెంకటప్పల నాయుడు స్వయంగా దగ్గ రుండి కాల్వ ల్లో మురుగు తొల గుంపు పనులను చేపిస్తున్నారు. కొట్టిశగ్రామంలో ఉన్నటు వంటి అన్ని కాల్వల్లో పూడికలు తొలగింపు పనులు పూర్తి చేస్తున్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

విశాలాంధ్ర – తెర్లాం : మండలంలో జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా తెర్లాం మండలం అరసబలగ, లింగాపురం, అంట్లవార గ్రామాలలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ జె నరేంద్ర కుమార్, డాక్టర్ అరుణ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు కొరగంజి సాయిరాం, బూరాడ తవిటి నాయుడు గ్రామ పెద్దలు పాడి రైతులు పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యున్నతికి రోటరీ క్లబ్ నిరంతరం కృషి

విశాలాంధ్ర – విజయనగరం టౌన్ : విద్యార్థుల అభ్యున్నతికి రోటరీ క్లబ్ నిరంతరం కృషి చేస్తుందని విజయనగరం రోటరీ సెంటర్ క్లబ్ అధ్యక్షుడు విజయ్ కుమార్ అగర్వాల్ పేర్కొన్నారు. రోటరీ సెంట్రల్ క్లబ్ నిర్వహిస్తున్న నవతరోత్సవాలలో భాగంగా శుక్రవారం పట్టణంలోని కేఎల్ పురంలో ఉన్న మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్స్ పుస్తకాలు, పెన్సిల్‌లు, పెన్నులు, జామెట్రీ బాక్స్ లు ఉచితంగా పంపిణి చేసారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు విజయ్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ రోటరీ నిర్వహిస్తున్న నవతరోత్సవాల పోటీలకు పాఠశాలల నుంచి చక్కని స్పందన లభిస్తుందని అన్నారు. నోట్స్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో రోటరీ సెంట్రల్ క్లబ్ కార్యదర్శి ఉదయ్,ఆర్. శంకర్ రెడ్డి. ప్రధానోపాధ్యాయులు సుహాసిని, మైలపిల్లి పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

శక్తీవంతమైన కుటుంబం ఉండాలనేదే ధ్యేయం

విశాలాంధ్ర – తెర్లాం : ప్రధాన మంత్రి స్వస్త్ నారి సశక్త్ పరివార్ మహిళలుకు వైద్య సేవలు అందించాలని సంకల్పం తో ఆరోగ్యావంతమైన మహిళలు శక్తీవంతమైన కుటుంబం ఉండాలని కేంద్ర ప్రభుత్వం వైద్య సేవలు అందించాలని, దేశం వ్యాప్తంగా ఆరోగ్య రూపురేఖలను మార్చాలని, దేశావ్యాప్తం గా వైద్య మరియు ఆరోగ్య శిబిరాలు, 8వ జాతీయ పోషణ మాషోత్సవ ప్రారంభం మరియు ప్రధాన మంత్రి మాతృ వందన యోజన క్రింద ప్రసూతి ప్రయోజనాలు అందాలని కేంద్ర ప్రభుత్వం సూచించినప్పటికి తెర్లాం మండలం లో వైద్య అధికారులు ముందుగా వైద్య సేవలు కోసం ప్రజలకు ప్రచారం చెయ్యకపోవడం, మరియు సమయ పాలన లేకపోవడం వలన ప్రజలకు అంతంత మాత్రమే వైద్యం అందుతుంది అని, వైద్య అధికారులు మా గ్రామాలకు వచ్చి మెడికల్ క్యాంప్ నిర్వహిస్తారని ముందుగా సమాచారం లేక పల్లెల్లో ఉన్న ప్రజలు ఎవరి పనులకు వారు యదాతిది గా వెళ్లిపోతున్నారు అని, అదే ముందుగా తెలిస్తే గ్రామం లో వైద్య సేవలు చేయించుకునే వాళ్ళం అని, తెచ్చిన బాక్స్ లు బాక్స్ లు మెడిసన్ తెచ్చినట్టే తిరిగి తీసుకు వెళ్లిపోవడం తప్ప ప్రజలకు అందడం లేదని, మెడికల్ అధికారులే తప్ప వైద్యం కోసం ప్రజలు కొరత అయ్యారని, దీనికి కారణం వైద్య అధికారులు ముందుగా సమాచారం ఇవ్వక పోవడమే అని గ్రామాల్లో ప్రజలు అంటున్నారు. మహిళలకు వైద్య పరీక్షలు, ఆరోగ్య సేవలు అందించాలని మరియి ఆరోగ్యమైన జీవన విధానాలు అలవాటు చేసుకోవాలని, అలాగే స్వస్థత అంశాలను సూచించాలని వైద్య సిబ్బందికి సూచించినప్పటికి గ్రామాల్లో సమాచారం లేక, అవగా హన లేక ప్రైవేట్ ఆసుపత్రికి ప్రజలు బారులు తీరుతున్నారు అని ప్రజలు అంటున్నారు. ఇప్పటికయినా ఉన్నత అధికారులు దృష్టి పెట్టి గ్రామాల్లో మెడికల్ క్యాంప్ నిర్వహించేటప్పుడు ఆ గ్రామ ప్రజలు అందరికి ముందుగానే తెలియపరచి సకాలంలో లో వైద్య సేవలు అందించినట్లు అయితే గ్రామాల్లో ఉన్న మహిళలకు ప్రధాన మంత్రి పెట్టిన ఆరోగ్య శిభిరలు ఉపయోగపడేటట్లు ఉండాలని ప్రజలు వైద్య అధికారులను కోరుతున్నారు.

బీపీఎం పాఠశాలలో పరిసరాల పరిశుభ్రత

విశాలాంధ్ర – విజయనగరం : స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక బిపిఎం పాఠశాలలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. పాఠశాల ఆవరణ అంతా పరిశుభ్రపరిచి చెత్తలను ప్రత్యేక వాహనంలో తోడ్కొని వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని అక్టోబర్ 2 వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. రోజుకు ఒక రీతిన ప్రజలలో స్వచ్ఛతపై అవగాహన కల్పించే బృహత్తర కార్యక్రమాలను రూపొందించడం జరిగిందన్నారు. విద్యార్థి దశ నుండి పరిశుభ్రతపై అవగాహన కల్పించే కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టామన్నారు. పాఠశాలల ఆవరణతో పాటు తమ ఇంటి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శంకర్రావు, సహా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయడం దారుణం

బొబ్బిలి మాజీ శాసనసభ్యులు. శంబంగి

విశాలాంధ్ర-రామభద్రపురం: మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డిఎంతో పట్టుదల తో రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రాంతాలలో 17 వైద్య కళాశాలలను తీసుకొని వచ్చి నిర్మాణాలు చేపడితే ఈ ప్రభుత్వము వాటిని ప్రైవేట్ పరం చేయడం చాలా దారుణమని బొబ్బిలి మాజీ శాసనసభ్యులు ఎస్ వెంకట చిన అప్ప ల నాయుడు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎంపీపీ లక్ష్మణరావు తో కలిసి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అంత కక్ష సాధింపు రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. ఎంతో అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు వైద్య కళాశాలను కనీసం ప్రతిపక్ష నాయకులతో సంప్రదించకుండా ప్రైవేటుపరం చేయడం ఎక్కడ న్యాయమని ప్రశ్నించారు. అభివృద్ధి పేరుతో తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వము ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు ప్రవేశపెట్టిందని వాటిలో ఈ ప్రభుత్వము కనీసం ఒక్క పథకం కూడా అమలు చేయకపోవడం చాలా విడ్డూరంగా ఉందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కూటమి నాయకులు రెచ్చిపోతున్నారని, వారందరికీ తగిన బుద్ధి చెప్పవలసిన సమయం వస్తాదని అంతవరకు ఎదురుచూడాలని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం చేతకాక ఎంత సేపు ప్రతిపక్షంపై విరుచుకుపడడమే తప్ప చేసిందేమీ లేదని అన్నారు. నాలుగు సార్లు రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రిగా అవకాశం ఇస్తే అవకాశాన్ని సద్వినియోగం చేయకుండా వైసిపి నాయకులు పై కక్షి కట్టి జైలుకు పంపిస్తున్నారని అన్నారు. 17 కళాశాలలో 10 పది వైద్య కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని అన్నారు. ఈ విషయాలన్నీ ప్రజల గమనిస్తూనే ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సంపంగి వేణు, జేఏసీ కన్వీనర్ చింతల సింహాచలం నాయుడు,పా ల సొసైటీ అధ్యక్షులు చిన్నమనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణ నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

ఆప్ రాష్ట్ర అధికార ప్రతినిధి దయానంద్

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లను ప్రైవేటీకరణ చేసేలా కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన జి. ఓ. ను వెంటనే రద్దు చేయాలనీ ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కె.దయానంద్ డిమాండ్ చేసారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యం సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని, %ఖ్ఖ్రా% విధానంలో సామాన్యులు ఏ విధంగా వైద్య విద్యను అందుకోగలరని ప్రశ్నించారు. విద్యార్థులు పట్ల చిత్తశుద్ధి ఉంటే గత ప్రభుత్వం తీసుకువచ్చిన 17 ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లను మరింత మెరుగ్గా తీర్చిదిద్ది సామాన్య విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలే తప్పా వైద్య విద్యను సామాన్యులకు దూరం చేసేలా ఇటువంటి విధానాలను తీసుకురావడం సరికాదని అన్నారు. ఇప్పటికే ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో పేదలకు అందే ఉచిత వైద్య సేవలు నిలిచిపోవడంతో పేద, సామాన్య మధ్యతరగతి ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పుడు వైద్య విద్యను కూడా దూరం చేయాలని %ఖ్ఖ్రా% విధానం తీసుకురావడం ఎంతమాత్రం సమర్ధనీయం కాదని, దీనిని ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లను ప్రైవేటీపరం చేసే జి. ఓ. ను రద్దు చేయాలనీ డిమాండ్ చేసారు.

జిందాల్ నిర్వాసితుల కోసం అసెంబ్లీలో చర్చించాలి

విశాలాంధ్ర-శృంగవరపు కోట: జిందాల్ నిర్వాసితుల కోసం అసెంబ్లీలో మానవీయ కోణంలో చర్చించి నిర్వాసితులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు, మా భూమి మాకు ఇవ్వాలంటూ నిర్వాసితులు నల్ల జెండాలు ప్రదర్శించారు, గో బ్యాక్ జిందాల్ ప్లే కార్డులో పెట్టారు. శుక్రవారం బొడ్డవరంలో నిర్వాసితులతో జరిగిన ఆందోళన అనంతరం వారు మాట్లాడుతూ 18 ఏళ్లయినా కంపెనీ కట్టనందన సర్వం కోల్పోయిన మాకు మా భూమి మాకు ఇవ్వాలని కోరారు. ఉద్దేశ పూర్వకంగా జిందాల్ యాజమాన్యం బొడర ప్రాంతంలో ఉన్న గిరిజన దళిత ఢీ పట్టా రైతుల నుంచి తీసుకున్న భూమిని నేడు ప్లాట్లు వేసి అమ్మడానికి సిద్ధపడడం సిగ్గుచేటు అన్నారు. నాడు కంపెనీ కట్టి బాధితులను ఆదుకుంటామని చెప్పి భూమి లాక్కున్నారన్నారు. భూమిచ్చిన రైతులందరికీ ఉద్యోగాలు ఇస్తాం, భూమి విలువకు సరిసమానమైన వాటా రూపంలో షేర్ ఇస్తాం అని చెప్పి భూములు లాక్కొని క ఒక తరాన్ని ఉంచేసారన్నారు తక్షణమే ప్రభుత్వం జిందాల్ నిర్వాసితుల సమస్యను మానవయ్య కోణంలో చర్చించి మోసం చేసిన జిందాల్ పై చర్య తీసుకొని అందాల నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ సొండి సోమేశ్వరరావు, ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నల్లా జగన్ పెదకండేవల్లి సర్పంచ్ యల్ల వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యుడు బోధల దేవుడు, మాజీ ఎంపీపీ ఒంటి అప్పారావు మాజీ ఎంపీటీసీ సభ్యుడు బోజంకి గోవిందరావు, పెద్దలు మురళిరాజు, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

పోఖరాలో విజయనగరం అథ్లెటిక్స్‌లో మెరిసిన ప్రతిభ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: సౌత్ ఆసియన్ ఫెడరేషన్ ఫర్ ఆల్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5 నుండి 9 వరకు పోఖరాలోని రణగశాల స్టేడియంలో నిర్వహించిన అంతరా ్జతీయ అథ్లెటిక్స్ పోటీలలో విజయనగరం జిల్లా మాస్టర్ అథ్లెట్లు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాల వర్షం కురిపించారు. జిల్లా నుంచి 12 మంది గిరిజన క్రీడాకారులు పాల్గొనగా, వారిలో చాలామంది బంగారు పతకాలు దక్కించుకున్నారు. మండంగి శ్రీనివాసరావు 10 కి.మీ రన్నింగ్, 5 కి.మీ వాకింగ్‌లో బంగారు పతకాలు గెలిచారు. జీలకర్ర జయరాం 200 మీటర్ల రన్నింగ్‌లో బంగారు సాధించారు. కె. నరేష్ 400 మీ, 200 మీ రన్నింగ్‌లో రెండు బంగారు పతకాలు కైవసం చేసుకున్నారు. పి. కోటేశ్వరరావు త్రిపుల్ జంప్, జావెలిన్ త్రోలో బంగారు పతకాలు గెలుపొందారు. అదే విధంగా ఆరిక భుజంగారావు జావెలిన్ త్రో, 5 కి.మీ రన్నింగ్‌లో బంగారు పతకాలు సాధించగా, జె. పోలిరాజు 200 మీ రన్నింగ్, లాంగ్ జంప్‌లో బంగారు పతకాలు గెలిచారు. తాంగుల మంగ్లా 800 మీ రన్నింగ్, త్రిపుల్ జంప్‌లో బంగారు పతకాలు అందుకున్నారు. డి. చంద్రకాంత్ 400 మీ రన్నింగ్‌లో బంగారు పతకాన్ని సాధించగా, బి. చంద్రరావు అదే విభాగంలో రజత పతకంతో రాణించారు.ఈ విజయాలు సాధించిన క్రీడాకారులు అందరూ గిరిజన వర్గాలకు చెందినవారని, కష్టనష్టాలతో జీవనం సాగిస్తున్నారని కోచ్ %ఉ% సెక్రటరీ శ్రీ రామచంద్రరావు తెలిపారు. క్రీడాకారుల ప్రతిభను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు వీరికి రన్నింగ్ స్పైక్ షూలు అందించి ప్రోత్సహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

21న గురజాడ జయంతోత్సవం

జిల్లా కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం: మహాకవి గురజాడ వెంకట అప్పారావు జయంతోత్సవాన్ని ఈ నెల 21 ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి ఆదేశించారు. ఉత్సవ నిర్వహణపై సంబంధిత అధికారులతో తమ ఛాంబర్‌లో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహాకవి గొప్పదనాన్ని చాటే విధంగా ఉత్సవాలను నిర్వహించాలని అన్నారు. ఆదివారం ఉదయం 9 గంటలకు గురజాడ స్వగృహంలో కార్యక్రమాన్ని ప్రారంభించాలని, అక్కడినుంచి గురజాడ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం పూలమాలలతో మహాకవికి నివాళులర్పించాలని సూచించారు. గురజాడ విరచిత దేశభక్తి గేయాలను ఆలపించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ శాఖలన్నీ తమకు అప్పగించిన బాధ్యతలను ఖచ్చితమైన ప్రణాళికతో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి, పర్యాటకాధికారి కుమారస్వామి, మున్సిపల్ కమిషనర్ పి.నల్లనయ్య, డిఈఓ మణిక్యంనాయుడు, డిఎస్‌పి గోవిందరావు, డిపిఆర్‌ఓ పి.గోవిందరాజులు, ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్సిపాల్ మండపాక నాగలక్ష్మి, గురజాడ కుటుంబ సభ్యులు ఇందిర తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల లాంచనాలతో నాగ భూషణం అంతిమ వీడ్కోలు..

విశాలాంధ్ర-బొబ్బిలి: నియోజకవర్గ పరిధిలో బాడంగి మండలం అనారోగ్యంతో మృతిచెందిన పోలీస్ కానిస్టేబుల్ బేతనవల్లి నాగభూషణంకు పోలీసులు లాంఛనాలతో ఘనంగా అంతిమ వీడ్కోలు పలికారు. బాడంగి మండలం గొల్లాది గ్రామానికి చెందిన నాగభూషణం 1406 వీసీ 2009 బ్యాచ్. బొబ్బిలి లో హోంగార్డు గా విధుల్లో చేరి 2009 లో కానిస్టేబుల్ గా ఉద్యోగన్నతి పొందారు. ప్రస్తుతం తెర్లాం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్నారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ విజయ నగరం లో తిరుమల మెడికోవర్ లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. బొబ్బిలి డీఎస్పీ భవ్యా రెడ్డితో పాటు పలువురు పోలీస్ అధికారులు నివాళులు అర్పించారు. అలాగే డీఎస్పీ చేతులమీదుగా పోలీస్ శాఖ నుంచి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మృతుని కుటుంబానికి పోలీస్ శాఖ నుంచి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం పోలీసులు అధికారిక లాంఛనాలతో అంతిమ సంస్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసులు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రెడ్డి కంచేరులో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర-భోగాపురం: రెడ్డి కంచేరు గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ బైరెడ్డి రమణ రెడ్డి ఆధ్వర్యంలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన వైద్యులు దివ్య, స్రవంతి, ప్రియాంకతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు కేన్సర్ స్క్రీనింగ్, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ పరీక్షలు చేశారు. అలాగే మందులు పంపిణీ చేసి, గర్భిణీ స్త్రీల కోసం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. గ్రామస్థులు ఈ శిబిరం పెద్ద ఎత్తున వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పోషకాహార ప్రయోజనాలు, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బైరెడ్డి దుర్గయ్య రెడ్డి, సీరపు వంశీ రెడ్డి, సీరపు దుర్గారెడ్డి, బొల్లింకల చిన్నయ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెర్లాం మోడల్ ప్రైమరీ స్కూల్ ను ఎంఈఓ పరిశీలన

విశాలాంధ్ర-తెర్లాం: మండలం లో శుక్రవారం తెర్లాం మోడల్ ప్రైమరీ స్కూల్ ను ఎం ఈ ఓ జే. తిర్నాధరావు పరిశీలించారు. స్కూల్ అసెంబ్లీ ని , విద్యార్థుల హాజరును మరియు విద్యార్థుల అకాడమిక్ లెవెల్స్ ను పరిశీలించారు. హోమ్ వర్క్ బుక్స్ , చదవడం వ్రాయడం యొక్క నైపుణ్యాలను తనిఖీ చేశారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం ను మరియు తదితర అంశాలు ను పరిశీలించారు అని ఎం ఈ ఓ జే.తిర్నాదరావు విలేకర్ల తో తెలిపారు.

గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన

విశాలాంధ్ర- శృంగవరపు కోట : స్వస్త్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ ప్రోగ్రాం ఎస్ కోట కో -లొకేటెడ్ పీ హెచ్ సి ఆధ్వర్యంలో సీతంపేట గ్రామంలో రామాలయం వద్ద,శుక్రవారం గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భముగా సబ్ సెంటర్ వద్ద రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శృంగవరపుకోట మేజర్ పంచాయతీ సర్పంచ్ గనివాడ సంతోషి , మాట్లాడుతూ. గర్భిణీ, బాలింతలకు, పౌష్టికాహారం ఆవశ్యకత గురించి, స్త్రీ శక్తి గురించి గర్భిణీలు, బాలింతలు తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం బ్యాంక్ ఆఫ్ బోరడా ఉద్యోగిని కె.వనిత ఫుడ్ బాస్కెట్స్ పంపిణీ చేశారు., ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టిక ఆహారం స్టాల్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమమునకు , ఎంపీటీసీ యాలమంచాలి అప్పల సత్యం గ్రామ పెద్దలు బంగారు నాయుడు,వైద్య సిబ్బంది డా. మనసా, సబ్ సెంటర్ సిబ్బంది, ఎం ఎల్ హెచ్ పి లు, హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ , ఐసిడిఎస్ సూపర్వైజర్ దేవి , అంగన్వాడి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వర్గీయ కేపీ ఈశ్వర్ 4వ వర్ధంతి

విశాలాంధ్ర -విజయనగరం ఫోర్ట్: స్వర్గీయ కేపీ ఈశ్వర్ 4వ వర్ధంతి వేడుకలు శుక్రవారం పట్టణంలోని కాశీపతి భవనం లో నిర్వహించారు. సుంకరి సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, బంధువులు పాల్గొని ఆయన ప్రతిమకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రొంగలి పోతన్న, టీవీ శ్రీనివాసరావు (అడ్వకేట్), ప్రభు మాస్టర్, శ్రీమతి పప్పు సరోజిని, శ్రీమతి రత్నం, దవల సర్వేశ్వరరావు తదితరులు పాల్గొని స్వర్గీయ ఈశ్వర్ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆయన ప్రజా సేవా తపనను గుర్తుచేసుకుంటూ నివాళులు ఘనంగా అర్పించారు.

లిమద్యంకు బానిసై వ్యక్తి మృతి

కేసు నమోదు చేసిన వల్లంపూడి ఎస్సై యస్. సుదర్శన్

విశాలాంధ్ర-వేపాడ : మండల కేంద్రమైన వేపాడ గ్రామానికి చెందిన పూడి శంకర్ (50) మద్యానికి బానిసై శుక్రవారం మధ్యాహ్నం మృతి మృతి చెందాడు. ఇందుకు సంబంధించి వల్లంపూడి పోలీసులు కుటుంబీకులు ఇచ్చిన వివరాల మేరకు మృతుడు శంకర్ మద్యానికి బానిసై తరుచూ తాగుతుండేవాడిని గత రెండు రోజులుగా మద్యం అధికంగా తాగుతున్నాడని గ్రామ సమీపంలోని ఒక మామిడి తోటలో అధికంగా మద్యం తాగి అక్కడే మృతి చెందినట్లు తెలిపారు.మృతుడు శంకర్ కి భార్య కొండమ్మ, ఒక కుమార్తె,ఒక కుమారుడు ఉన్నారు.మృతుని కుమారుడు పూడి సంతోష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం ఎస్.కోట సిహెచ్సికి తరలించడం జరిగిందని ఎస్ఐ సుదర్శన్ తెలిపారు.

రాజాంలో తాగునీటికి అంతరాయం....

విశాలాంధ్ర-రాజాం : రాజాం మున్సిపాలిటీ ప్రాంత ప్రజలకు ముఖ్య విజ్ఞప్తి రేగిడి పంపు హౌస్ వద్ద నీటి పంపింగ్ చేసే రెండు పంపుల్లో ఒక పంపు పాడైపోవడం వలన వాటి తాలూకా మెటీరియల్ తెప్పించి అవి రిపేరు చేసి బాగు చేయుటకు ఒకటి రెండు రోజులు సమయం పడుతుంది కావున, మరమ్మతులు పూర్తయినంత వరకు రాజాం మున్సిపాలిటీ పరిధిలో గల ప్రాంతాలకు త్రాగునీటి సరఫరా అంతరాయం జరుగుతున్నది. ఈ సమస్య. పరిష్కారం కాగానే నీటి సరఫరా యధావిధిగా సరఫరా జరుగుతుంది. ప్రస్తుతం మంచినీటి ట్యాంకర్ల ద్వారా వీధులలో త్రాగునీరు సరఫరా చేయడం జరుగుతుందని ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించాలని కమిషనర్ జె.రామప్పలనాయుడు తెలిపారు.

కాశిందర వలస గ్రామంలో యూరియా ఎరువులు పంపిణీ కేంద్రాలను తహశీల్దార్ పరిశీలన

విశాలాంధ్ర -బొబ్బిలి: మండలం కాశిందర వలస గ్రామంలో శు క్రవారం తహశీల్దార్ ఎం శ్రీను ఆర్.బి.కె కేంద్రాల ద్వారా రైతులకు పంపిణీ చేస్తున్న యూరియా ఎరువులు కేంద్రాలను పరిశీలన చేశారు. యూరియా ఎరువులు సమస్యలు పై రైతులు తహశీల్దార్ ఎం శ్రీను కు తెలిపారు. రైతులందరికీ ప్రభుత్వం ఆర్.బి.కె కేంద్రాల ద్వారా పూర్తిస్థాయిలో పంపిణీ జరుగుతుందని రైతులకు భరోసా ఇచ్చారు.

నాటుసారా జోలికి వెళ్తే కఠిన చర్యలు తప్పవు : ఎక్సైంజ్ సిఐ జనార్ధన్

విశాలాంధ్ర -మెంటాడ: మెంటాడ మండలం ఆంద్ర, లోతుగెడ్డ, తమ్మిరాజుపేట, వానిజ గ్రామాలను సారాయి రహిత గ్రామాలుగా గత నెలలో గ్రామ కమిటీ, మండల కమిటీ, గ్రామప్రజల సమక్షంలో అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎక్సైంజ్ సిఐ జనార్దన్ ఆధ్వర్యంలో సదరు గ్రామాల్లో ప్రత్యేక దాడులు, పరివేక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాల పరిస్థితిని ఎప్పటికప్పుడు వాకబు చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా నాటు సారా తయారీ, అమ్మకాలు జరిపినా కఠినమైన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. సారాయి రహిత వాతావరణం కొనసాగేందుకు కమిటీ సభ్యులు, ప్రజల సహకారం ఎంతో కీలకమని సిఐ జనార్దన్ పేర్కొన్నారు. గ్రామస్థుల మద్దతుతోనే ఈ లక్ష్యం సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పి.నరేంద్రకుమారు, హెచ్‌సీలు యమ్.డి. జే.బాషా, లోకాభీ తదితరులు పాల్గొన్నారు.

సిరిపురం గ్రామానికి సందర్శించిన ప్రధాన కార్యనిర్వహణాధికారి

విశాలాంధ్ర-గంట్యాడ : విజయనగరం జిల్లా పరిషత్ ప్రధాన కార్యనిర్వాహణాధికారి బీవీ సత్యనారాయణ శుక్రవారం గంట్యాడ మండలంలోని సిరిపురం గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో ఇంటింటి వద్ద రోజువారీ తడి చెత్త-పొడి చెత్త వేరు సేకరణ, "చెత్త నుండి సంపద" తయారీ కేంద్రం మరియు త్రాగు నీరు పథకం అమలు పరిస్థితులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గంట్యాడ ఇంచార్జ్ ఎంపీడీఓ బి. రాములమ్మ, పంచాయతీ కార్యదర్శి కె. శ్రీను, ఇంజినీరింగ్ సహాయకురాలు శ్రీమతి ఆర్. వైదేహి పాల్గొన్నారు.

బాక్సింగ్ విజేతలకు అభినందనలు

విశాలాంధ్ర -విజయనగరం టౌన్: నగరంలోని రాజీవ్ క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ బాక్సింగ్ సెలెక్షన్ జరిగాయి. అండర్ 14, 17,19 బాయ్స్, గర్ల్స్ విభాగాల్లో ఈ పోటీలు జరగ్గా అండర్ 14 లో ఐదుగురు బాయ్స్, 17 లో నలుగురు బాయ్స్, 19 లో ఐదుగురు బాయ్స్, గర్ల్స్ బాక్సర్ ముగ్గురు ఈ సెలెక్షన్స్ లో విజేతలుగా నిలిచారు. వీరిని విజయనగరం జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు అవనాపు భార్గవి, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, విజయనగరం బాక్సింగ్ అసోసియేషన్ చైర్మన్ ఐవిపి రాజు ,జనరల్ సెక్రెటరీ లక్ష్మణరావు ,కేలేండియా కోచ్ సీతారామాంజనేయులు, బిపిఎం కోచ్ లు, సంతోష్, వ్యాయామ ఉపాధ్యాయుడు శంకర్రావు, రింగ్ అఫీషియల్ మహేష్, సీనియర్ కోచెస్ రామ కృష్ణ, రమణ సతీష్ కాళ్ళ మహేష్ తదితరులు అభినందించారు.

ఎరువుల దుకాణాలలో విజిలెన్స్ తనిఖీలు



విశాలాంధ్ర-జామి: మండలంలోని పలు ఎరువులు దుకాణాలలో విజిలెన్స్ అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చారు. భీమసింగి లో ఉన్న మన గ్రోమోర్ దుకాణంలోనూ,జామి లోని బాలాజీ స్టోర్ లోను తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ సీఐ డివివి సతీష్ కుమార్, ఏజీ సురేష్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ ఏ. కామేశ్వరరావు, తిరుపతిరావు ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో భాగంగా ఎరువుల నిల్వలు స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులు, ఈపోస్ మిషన్లు లో డిబిటీలను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎరువులను అధిక ధరలకు అమ్మినా, కృత్రిమ కొరత సృష్టించిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాగే వారి లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ అధికారులతో పాటు మండల ఏవో ఎం.పూర్ణిమ, ఏ ఈ ఓ షేక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.